:: " సుందరకాండ పఠనం " - కార్యక్రమ ప్రారంభంలో ... :: (01.05.2021)

01. పల్లవి : అవధరించ గదయ్య అన్ని రసములు నీవు ।
తివురుచునబ్బెనిదె తేనె మోవి రసము ॥ ॥ అవధరించ ॥

02. చరణం : చెలియ చక్కదనాన శృంగార రసము ।
వెలయ బొమ జంకెనల వీర రసము ।
కలయు రతి కాంక్షలను కరుణా రసము ।
అలరు మై పులకలను అద్భుత రసంబు ॥ ॥ అవధరించ ॥

03. చరణం : తరుణి సరసములను తగు హాస్య రసము ।
పరుషంపు విరహాన భయ రసంబు ।
బెరయు నిబ్బరములను భీభత్స రసము ।
గరిమ మరుయుద్ధాన ఘన రౌద్ర రసము ॥ ॥ అవధరించ ॥

04. చరణం : వనిత ఆనందముల వడి శాంత రసము ।
ననుపు మంతనములను నవ రసములు ।
యెనలేని శ్రీ వేంకటేశ నీతో కూడి ।
దిన దిన వినోదాల తిరమాయ రసము ॥ ॥ అవధరించ ॥